వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప శనివారం 18 నవంబరు 2023

## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠినచర్యలు తప్పవు

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 17 ప్రభాతవార్త** ఎవరైనా విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని విద్యుత్తుశాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ నందు ఎడి ఎం.భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకస్మికంగా రైల్వేకోడూరు మండలంలోని మ్యాంగో యార్డు పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలిసి 147 సర్వీసులను తనిఖీ చేసినట్లు శ్రీనివాస్‌బాబు తెలిపారు. వీటిలో అదనపు లోడ్ విభాగం నుంచి 7 సర్వీసులకు గాను 29 వేలు, 6 సర్వీస్‌లకు మాల ప్రాక్టీస్‌కు 30 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ రమేష్, డిఇఇ మధుసూదన్, మధులత, ఎఇ మస్తాన్‌వలి, రవికుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పులివెందుల రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో పబ్లిక్‌హెల్త్ విభాగంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందిన పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఒక్కొక్కరికి రూ.5లక్షల పరిహారాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే సాధారణ మరణం పొందిన 7మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున పరిహారాన్ని ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల చేతుల మీదుగా బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నాటుసారా తయారీ స్థావరాలపై ఎస్ఈబి దాడులు



**మదనపల్లెక్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త :** అన్నమయ్యజిల్లా మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం పారేసువారిపల్లె అటవీప్రాంతంలో అక్రమంగా నాటుసారా తయారీ చేస్తున్న స్థావరాలపై ఎస్ఈబి పోలీసులు దాడులు చేశారు. అడిషనల్ ఎస్పి డాక్టర్ వి.బి.రాజ్‌కుమార్ ఆదేశా మేరకు మదనపల్లె ఎస్ఈబి ఇన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ అజాంద్‌బాషాకు వచ్చిన సమాచారం మేరకు నిమ్మనపల్లె మండలం పారేసువారిపల్లె అటవీప్రాంతంలో అక్రమంగా నాటుసారా తయారీ స్థావరాలు, అక్రమంగా విక్రయిస్తున్న వారిపై దాడులు చేశారు. ఈ దాడుల్లో సారాకు సిద్ధంగా ఉన్న 3500లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంచేసి, 60లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ అక్రమ నాటుసారా తయారీ చేస్తున్న పారేశ గంగాధర్, మణికంం, నరసింహులు,పి.శివమూర్తి, బొంగ మనోహర్,పి.రెడ్డప్ప,పారేసి నరసింహులు,పుర్రా సరేంద్ర , పారేశ వెంకటరమణ, బొంగా మల్లికార్జున,చాకలి రామన్నలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో బిఎంపిపి ఎస్ఐ ఎస్ఈబి పి.రాజశేఖర్, డిటిఎఫ్ ఎస్ఐ రాయచోటి హేమకుమార్, సిబ్బంది హరికుమార్, మునిరామయ్య, చంద్రశేఖర్, దామోదర్, ప్రసన్నకుమార్, లవకుమార్, బాలక్రిష్ణ, రేఖారాణి, సునీల్, స్పెషల్‌పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గౌతమ్ స్కూల్ విద్యార్థి



**గాలివీడు, నవంబర్ 17(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి శ్రీనివాసులురెడ్డి(10వ తరగతి) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సింటో ఇమ్మానెయుల్, శైజుథామస్‌లు తెలిపారు. శుక్రవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ వైఎస్ఆర్ కడప జిల్లా వారు బద్వేల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థి మదనపల్లిలో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పేదల భూములకు సర్వహక్కులు కల్పించిన రాష్ట్రష ప్రభుత్వం



**రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు ప్రభుత్వం యాజమాన్య హక్కులు కల్పించి భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పేర్కొన్నారు. శుక్రవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా నూజివీడులో పేదలకు భూ పంపిణీ,నిషేధిత భూములకు భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు గిరీష పీఎస్, స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డితో కలిసి నిషేధిత భూములకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. భూమి లేని పేదలకు భూమిని అందిస్తూ నిషేధిత భూములపై సర్వహక్కులు కల్పించి పేద రైతుల చిరకాల భూ సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఇది పేదలకు సంబంధించిన కార్యక్రమమని ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూములకు యాజమాన్య హక్కులు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేకర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయండి



**రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ ఐక్యత చాటుతూ డిసెంబరు 10వ తేదీన విజయవాడలోని జింఖానా మైదానంలో జరిగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అసోసియేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రామమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రామ్మోహన్‌రెడ్డి, నాగేంద్ర, శంకరయ్య, శాంతిప్రియ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న జానపద కళలు



**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)** రానురాను పౌరాణిక, జానపద కళారూపాలు కనిపించకుండా పోతున్నాయి. పాఠశాలల స్థాయి విద్యార్థులకు వివిధ స ంస్థలు నిర్వహించే సాంస్కృతిక పోటీల్లో కూడా ఎక్కువగా సాంఘీక నాటికలు, నాటకాలు ప్రదర్శిస్తున్నారు. పౌరాణిక నాటకాల్లో అవసరమైన వేషధారణకు కనీసం రూ.1000 నుండి రూ.2000 వరకు ఖర్చవుతుండడం వల్ల పౌరాణిక పాత్రల వేషధారణకు భారీ ఖర్చు అవుతుండడంతో ఈ కళారూపాలు కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చాయి. ఒక పౌరాణిక నాటకం స్టేజిపైన ప్రదర్శించాలంటే ఆ నాటకంలో కనీసం పది మంది వరకు ఉండే పాత్రలకు ఎంత కాదన్నా వేలల్లో ఖర్చవుతుండడం వల్ల ఎక్కువగా సాంఘీక నాటకాలకే ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని నాటక సమాజాలు మాత్రం పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తున్నా ఇవి కేవలం నాటకపరిషత్‌లు జరిగినప్పుడే సాధ్యమవుతున్నది. ఒక నాటక పరిషత్ భారీ స్థాయిలో జరపాలంటే కనీసం లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితుల్లో నాటక పరిషత్‌లు జరపడం కూడా తగ్గిపోతుంది. ప్రభుత్వ పరంగా కళాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నా సాధిస్తున్న లక్ష్యాలు నామమాత్రంగా ఉన్నాయి. ఇలాగే ఇంకొన్నాళ్లు పరిస్థితులు కొనసాగితే మన పూర్వీకుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలను మనం శాశ్వితంగా కోల్పోయే ప్రమాదముంది. జానపద కళారూపాలకు ఖర్చు తక్కువగా ఉన్నప్పటికి వీటిని ప్రదర్శించడం అంత సులువు కాదు. అయితే ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలకు ఖర్చు తక్కువగా ఉన్నప్పటికీ వీటిని ప్రదర్శించడం అంత సులువు కాదు. అయితే ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలకు అగ్రస్థానం ఉంది. జానపద, పౌరాణిక కళారూపాలకు ఆదరణ ఉన్నప్పటికి పోషకులు లేక అవి కనుమరుగయ్యే స్థితికి రావడం. గమనార్హం. సమాజంతో రాజకీయ, సాంఘీక పరంగా మార్పులు, వచ్చినా ఈ కళారూపాలు నేటికి చెక్కు చెదరలేదు. అడపాతడపా ఆంజనేయస్వాఇ, శ్రీరాములు, శ్రీకృష్ణుడు వేషధారణలతో పాటు జాతీయ నాయకులైన మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితర నాయకుల వేషధారణలతో మన కళాకారులు వచ్చి పొట్టకూటి కోసం బిక్షం అడుక్కునే పరిస్థితుల్లో ఉన్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గతంలో యక్షగాన ప్రదర్శనలు, పగటి వేషాలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, మన పురాతన జానపద పౌరాణిక కళారూపాలకు నిదర్శనంగా అక్కడక్కడా జరుగుతున్నాయి. యక్షగాన ప్రదర్శనలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు దాదాపుగా వీధి దీపాల వెలుతురులో ఆరుబయట నాటక ప్రదర్ణనను గతంలో ఆస్వాదించేవారు. కాలానుగుణంగా ఆధునాతన భవంతిలో విజ్ఞానంతో రూపొందించిన కర్టన్లు, మైకులు, దేదీప్యమానంగా వెలిగే విద్యుత్తు దీపాల కాంతిలో నాటక ప్రదర్శనలు నేడు జరుగుతున్నాయి. అయితే సినిమాలు టీవీలు, డిష్ యాంటీనాలు, సెల్ ఫోన్లు, ఎక్కువ కావడంతో ఈ నాటక ప్రదర్శనలకు కూడా గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి, ఒకనాటి స ్మృతికి చిహ్నంగా నిలిచిన వీధి నాటకాలు పండుగలు, ఉత్సవాల్లో ప్రదర్శిస్తుండడటం ఒక విధంగా సంతోషించాల్సి ఉంది. ప్రభుత్వం జానపద, పౌరాణిక కళారూపాల అభివృద్ధికి కనీసం తమ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసమైనా ఉపయోగించి ఆదుకునేందుకు చర్యలు గైకొనాల్సి ఉంది. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం ఎంతో కాలంగా కళా రంగాన్ని నమ్ముకొని వస్తున్న కొన్ని కుటుంబాలు నాటకాల్లో వాడే దృశ్య మాలికలు, గదలు, కిరీటాలు, దుస్తులు, కత్తులు, ఇతర వస్తువులు అద్దెకిస్తూ నెట్టుకొస్తున్నాయి. రానున్న రోజుల్లో మన సంస్కృతి భావితరాలు మరచిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం జానపదాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అయోధ్యరాముని అక్షింతలు రాక



**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముని అక్షింతల వాహనం రాక వైభవంగా జరిగింది. పట్టణంలోని పలువురు బిజెపి నాయకులు వాహనం ముందు బైక్‌ర్యాలీ నిర్వహించి పూలతో స్వాగతించారు. ఆర్టీసి బస్టాండు నుంచి చిత్తూరు బస్టాండు అవెన్యూరోడ్డు, బెంగుళూరు రోడ్డు మీదుగా బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీవారినగర్‌లో వెలసియున్న గోవర్ధనగిరి, శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం వరకు అయోధ్య అక్షింతల వాహనం చేరింది. అక్కడ ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి పూజలు నిర్వహించి భక్తులకు అక్షింతలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టణానికి అయోధ్య రాముని అక్షింతలు రావడం పట్ల పలవురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్,మహేష్, రమేష్, బాలసుబ్రమణ్యం, భగవాన్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండను తవ్వి నిర్మాణాలు



**బద్వేలు, నవంబర్17, ప్రభాతవార్త :** పేదవాడు ఒక సెంటు స్థలం ఆక్రమిస్తే వెంటనే గ్రామ సచివాలయం సిబ్బంది, వీఆర్వోలో, రెవెన్యూ అధికారులు హడావుడి చేసి కూల్చేంతవరకు నిద్రపోరు. కొండను తవ్వి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారంటే దీని వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. చెన్నంపల్లె పంచాయతీలోని సర్వేనెంబరు 1581లో భూ కబ్జాలు యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పక్కనే ఎచివాలయం ఉన్నా, ఆక్రమణలు జరుగుతున్నా ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. వీఆర్వో అయితే ఎక్కడ ఆ క్రమణలు జరిగాయని ఎదురు ప్రశ్నలేసే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక పంచాయతీలో ప్రభుత్వ స్థలాలు ఎన్ని, ప్రైవేటు స్థలలు ఎన్ని అనే విషయం క్లుప్తంగా తెలిసి ఉన్నప్పటికీ ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో సమాచారం వచ్చే పిరస్థితి ఉన్నప్పటికీ ఇంత కబ్జా జరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. 1581 సర్వేనెంబరులో 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండి ఎక్కడ కబ్జాలు జరుగుతున్నాయో మాకెలా తెలుస్తుందని వీఆర్వో అంటుంటే విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ భూమి కాపాడ వలసిన రెవెన్యూ సిబ్బంది , అధికారులే ఏమి తెలియనట్లు వ్యవహరిస్తే కబ్జాదారులకు అడ్డాగా మారిపోతాయి . ఇప్పటికే బద్వేలు, గోపవరం మండలాలలో ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కబ్జాకు గురై ఒక సెంటు స్థలం కూడా కనపడని పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో ఇలా కొండను తవ్వి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారు. తెలియక నిర్మాణాలు చేపట్టినా వాటిని కూల్చవలసిన అధికారులు చోద్యం చూస్తుండడంతో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేపట్టి జీవనం సాగించే పరిస్థితి ఏర్పడ్డాక వారిని మళ్లి ఖాళీ చేయమంటే ఖాళీ చేయకపోగా ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే చెన్నంపల్లె పంచాయతీలో ఎక్కడ చూసినా ఆక్రమణలే జరుగుతున్నాయి. సహజసిద్దంగా ఏర్పడిన చెరువులు, కంటలు, కొండలు కూడా ఆకమ్రణకు గురవుతున్నా అధికారులు చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇటువంటి సమయంలో 1581 సర్వేనెంబరులో ఆక్రమణలపై అధికారులు స్పందించకపోగా చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఆ ప్రాంతంలో వేగంగా ఆక్రమణలు జరుగుతున్నాయి. మైదుకూరు రోడ్డు ఎడమ భాగంలో తిప్పంతా చెన్నంపల్లె పరిధిలోకి వస్తుంది. ఇప్పటికే అనేకమంది పట్టాలు లేకపోయినప్పటికీ ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టిన విషయం తెలిసిందే. అధికారుల నిర్లక్ష్యమే కబ్జాదారులకు అడ్డాగా మారుతున్న విషయం తెలుసుకోకపోతే రాబోయ రోజులలో ప్రభుత్వ స్థలాలు పూర్తిగా ఆక్రమణకు గురి కావడమే కాకుండా కబ్జాదారుల కబంధ హస్తాలలలో ప్రభుత్వ స్థలాలు స్వాధీనం ఉండే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంపై వీఆర్వోలను అడిగితే చెన్నంపల్లె పరిధిలో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, ఎక్కడ కబ్జాలు జరుగుతున్నాయో తెలుసులేకపోతున్నామని నిర్లక్ష్యం గా చెబుతున్నారు. బద్వేలులో 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పుడు ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున వీఆర్వో సహకారంతో 200 ఎకరాలు పేదలకు పంచే అవకాశం ఉంటుందని, ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిపి 200 ఎకరాలలో సుందరీకరణంగా మార్చుకునే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు.

## కడపలో అయోధ్య శ్రీరామ అక్షింతల శోభాయాత్ర



**కడప కార్పొరేషన్, నవంబరు 17, ప్రభాతవార్త:** కోట్లాది హిందువుల కల గత ఐదు శతాబ్దాల పోరాటాల ఫలితంగా రామ జన్మభూమి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ మందిర నిర్మానం శరవేగంగా జరుగుతుందని శ్రీఅచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ విరజానంద స్వామీజీ, శ్రీఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి శ్రీశ్రీ శివకుమార్ స్వామీజీలు అన్నారు. సరయు తీరంలో రూపుదిద్దుకుంటున్న శ్రీరామ జన్మభూమిలో భవ్యశ్రీరామ మందిరం వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభం అవుతుందని ప్రధాన గర్భాలయం ప్రాణప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. కర్నూలులోని భరతమాత మందిరం నుంచి ప్రత్యేక వాహనంలో పూజిత అక్షింతలను కడప జిల్లాకు 17న శుక్రవారం ఉదయం ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో అక్షింతలు కడపకు చేరుకున్నాయి. కడప నగరంలోని అల్మాస్‌పేటలో ఉన్న శ్రీప్రసన్న విగ్నేశ్వర, అభయ ఆంజనేయస్వామి నుంచి పాత బస్టాండులోని శ్రీ గాలిదేవర ఆంజనేయస్వామి గుడి వరకు పూజిత అక్షింతలు రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ధర్మాచార్య సంపర్క ప్రముఖ శ్రీ బెస్తవేముల రామ్‌మహేష్ జన సంపర్క, అభియాన్ ప్రముఖ శ్రీకాంత్, జనసంపర్క అభయాన్ ప్రముక్‌లు మురళీమోహన్‌రెడ్డి, చిక్కన్న, ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహ బలరాంకృష్ణ, విభాగ్ ప్రచార ప్రముఖ్ సంజీవరెడ్డి, జిల్లా ప్రచారక్ వెంకట శేషు, విస్తారక్‌లు శ్రీరాంకుమార్, రఘునాథ్రెడ్డి, కడప నగర, కార్యవాహ శ్రీనివాస్, ఒంటిమిట్ట, చెన్నూరు కార్యవాహకులు వేణుగోపాల్‌రాజు, వెంకట సుబ్బయ్య, స్వసేలు శ్రీకాంత్, హరీష్, సునీల్, ఉల్లి శ్రీనివాస్, జగదీష్, నరసింహారెడ్డి, సుబ్రమణ్యం, కుమార్, వెంకటేష్, చిన్న, బీజేపీ రాష్ట్ర సహకార్యదర్శి బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, గుడి ఛైర్మన్ రామస్వాఇ, వీహెచ్‌పీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి రామకృష్ణారెడ్డి, మహిళామూర్తులు, ధార్మిక హిందూ సంస్థలు, పెద్దలు, యువకులు, స్వసేవకులు, వీహెచ్‌పీ నేతలు, బజరంగ్‌దళ్ సభ్యులు దుర్గవాహిని, మహిళలు పాల్గొన్నారు.

## అలరించిన కవి సమ్మేళనం



**కడప కార్పొరేషన్, నవంబరు 17, ప్రభాతవార్త:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 4వ రోజు శుక్రవారం కడపలో బహుబాషా కవి సమ్మేళనంను నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వరరెడ్డి వ్యవహరించారు. తెలుగు సంస్కృతం భాషలలో తమ కవితలను వినిపించడం జరిగింది. దాదాపు 20 మందికి పైగా కవులు పాల్గొన్న కవి సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి డా.వల్లూరు బ్రహ్మయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప ఉపాధ్యక్షులు లయన్ పద్మప్రియ, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

**వకృత్వ పోటీలకు విశేష స్పందన**

విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు నేను చదివిన మంచి పుస్తకం 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పుస్తకం దాని విలువ ఏమిటి, 6, 7 తరగతులకు గ్రంథాలయాలు, వాటి ఉపయోగాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు 19న బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

## వైకాపా కార్యకర్తలతో ఎమ్మెల్యే భేటీ

**దువ్వూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** స్థానిక కల్యాణమండపంలో వైకాపా కార్యకర్తలతో స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి శుక్రవారం వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన మైదుకూరులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన ప్రజలందరూ ఈ సమావేశానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే ఇటీవల ఏపీకి జగన్ ఎందుకు కావాలలి అనే కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలన్నారు. సామాజిక బస్సు యాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధిక ప్రయోజనాలు కలిగాయని వారిని యాత్రకు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**దువ్వూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన దువ్వూరులో వివిధ పాఠశాలల్లో గ్రంథాలయ 56 వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞాన బండాగారాన్ని పెంచుకోవాలన్నారు. గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలున్నాయని విద్యార్థులు, యువకులు, వృద్ధులు, రాజకీయ పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులుంటాయన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**దువ్వూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిలోని చింతకుంట క్రాస్ రోడ్డులో కారు ఢీకొని 50 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో జాతీయ రహదారిపై చింతకుంట వద్ద ఒక కారు ఢీకొని తీవ్ర గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తీసుకెళ్లామని అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు నల్ల రంగు చొక్కా దరించినట్లు తెలిపారు. మృతుని దుస్తులను బట్టి చుట్టుపక్కల గ్రామాల్లో బిక్షాటన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతని అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. కడప రిమ్స్‌లో మృతదేహం ఉన్నట్లు ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**బద్వేలు, నవంబర్17, ప్రభాతవార్త :** పట్టణంలోని చెన్నంపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటసుబ్బమ్మ అనే మహిళ మృతి చెందింది. వివరాలలో కెళితే మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లెకు చెందిన వెంకటసుబ్బమ్మ రోడ్డు దాటుతుండగా బద్వేలు నుంచి మైదుకూరు వైపునకు వెళ్లే లారీ ఆనును ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మృతిరాలి భర్త ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. తల్లిదం డ్రులు ఇద్దరు మరణించడంతో వారి పిల్లలు ఇద్దరు అనాథగా మిగిలారు. ఈ ఘటనపై అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## నేడు కేవి.పల్లెలో మండల సర్వసభ్య సమావేశం

**కేవి.పల్లె, నవంబరు 17 ప్రభాతవార్త:** మండంలోని ఎంపీడీఓ సర్వసభ్య సమావేశంలో శనివారం ఉదయం 10గంటలకు ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి తెలిపారు. ఈసమావేశానికి ఎంపీటీసీలు,సర్పంచిలు, మండల స్థాయి నాయకులు, అధికారులు తమ నివేదికలతో తప్పక హాజరుకావలెనని కోరారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్త:** స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మానవ జీవితాన్ని మరింత అర్థవంతం చేయడంలో పుస్తకాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మనిషికి నిజమైన స్నేహితుడు పుస్తకమేనని తెలిపారు. ప్రపంచమేధావులు అందరూ గొప్ప వారంతా కూడా మంచి పుస్తకాలు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. విద్యార్థులు కూడా అటువంటి జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారుచూపిన బాటలో నడవాలని అందుకు పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగడపుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం అతి పెద్దదని ఇందులో 20000 పుస్తకాలు ఉన్నాయని తెలిపారు సాహిత్యం సైన్సు చరిత్ర శాస్త్ర సాంకేతిక రంగాలు నిఘంటువులు ఇతిహాస పురాణాలు పోటీ పరీక్షల పుస్తకాలు వార్తాపత్రికలు మేగజైన్సు, జర్నల్స్ అన్ని విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ఆనంద్, గ్రంథాలయ బాధ్యులు తిరుమల ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన నగర కమిటి ఎన్నిక




**పోరుమామిళ్ల, నవంబర్17, ప్రభాతవార్త :** అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నూతన నగర కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా నాయకులు అభిలాష్, పెంచలయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యావ్యవస్థను నాశనం చేశారని, అనేక కొత్త జీవో లు తీసుకువచ్చి విద్యార్థులనువిద్యకు దూరం చేసిన ఏకైక ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అనంతరం నూతన కమిటిని ఎను న్నుకున్నారు. ఇందులో భాగంగా నగర కార్యదర్శిగా ప్రసాద్, నగర సహ కార్యదర్శులుగా నందు, కార్తీక్ , సోషల్ మీడియా కన్వీనర్‌గా రోహిత్, ఎస్ఎఫ్‌డి కన్వీనర్ గా కార్తీక్, ఎస్.ఎఫ్ .ఎస్ . కన్వీనర్‌గా నాయబ్ రసూల్, నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సింగరయ్య, సింహాద్రి తదితరులను ఎన్నుకునా న్నరు.

## నేడే న్యాయవాదుల క్రికెడ్ సొసైటీ ప్రారంభోత్సవం

**కడప లీగల్, నవంబరు 17, ప్రభాతవార్త:** జిల్లా కోర్టులో ఉన్న న్యాయవాదుల సంఘంలోని సభ్యులకు కడప అడ్వకేట్స్ మ్యూచువల్ ఎయిడెడ్ తెఫ్ట్ క్రెడిట్ కోఆపరేటీవ్ సొసైటీని శనివారం ప్రారంభించనున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి, చీఫ్ ప్రమోటర్ జి.రామలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, ముఖ్య అతిథులుగా మొదటి అదనపు జిల్లా జడ్జీ శ్రీమతి జి.గీత, 4వ అదనపు జిల్లా జడ్జీ దీనబాబు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయవాద సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శనివారం ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి, చీఫ్ ప్రమోటర్ రామలింగారెడ్డిలు ఆ ప్రకటనలో కోరారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి


**రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణం కొత్తపేటలో నివాసం ఉన్న సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె మాజీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య నాయుడును శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. వెంకట సుబ్బయ్యనాయుడు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్యం ఎలా ఉంది, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పుట్టిన రోజునాటికి 4వేల ఇళ్ళు కట్టించి పేదలకు అందిస్తాం



**ప్రొద్దుటూరు,నవంబరు17,ప్రభాతవార్త :** డిశంబరు 21 తేదిన మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు నాటికి 4వేల మంది లబ్దిదారులకు ఇళ్ళు కట్టించి ఇస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం గృహనిర్మాణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఇళ్ళ నిర్మాణం పైన సమీక్షసమావేశం నిర్వహించి నిర్మాణంలో ఎందుకు జ్యాప్యం ఎక్కడ లోపం జరుగుతున్నదని అడిగి తెలుసుకున్నారు.డిశంబరు 21 తేది జగన్‌మోహన్‌రెడ్డి పుటి ్టనరోజుకు లబ్దిదారులైన పేదలకు సొంతింటి కళను నేరవేర్చి వారికి ఇళ్ళు కట్టించి ఇస్తామని దానికి అధికారులు చర్యలు తీసుకొని త్వరగా పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలో 24 వేల ఇళ్ళపట్టాలు ఇచ్చామని,ఇళ్ళు మంజూరు అయి రెండు సంవత్సరాలు అయినా పూర్తి చేయలేకపోవటానికి కారణం ఎమిటని అధికారులను ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇళ్ళపట్టాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టిన ఘనత ఒక్క జగన్‌కే దక్కుతులందని తెలిపారు.చంద్రబాబు పాలనలో ఒక్క సెంటు స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని,పెద్ద ఎత్తున పేదలకు ఇళ్ళను మంజూరు చేసి నిర్మించి ఇస్తుంటే టిడిపి నాయకులు అభినంధించాల్సింది పోయి బురదజల్లే ప్రయత్నం చేయటం సిగ్గుచేటని అన్నారు.జగన్ పుట్టిరోజునాడు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదలకు లబ్దిజరిగేవిధంగా చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో చేర్మేన్ భీమునిపల్లి లక్ష్మీదేవి,కమీషనర్ రమణయ్య,హౌసింగ్ డిఇ. గురప్రసాద్,ఏఇలు వెంకటేశ్వర్లు,కాంట్రాక్టర్లు తదితరులు పాల్గోన్నారు.

## ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కుటుంబంనకు టిడిపి అండగా ఉంటుంటుది



**ప్రొద్దుటూరు,నవంబరు17,ప్రభాతవార్త :** ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కుటుంబంనకు టిడిపి అండగా ఉంటుందని ఆపార్టి జాతీయకార్యదర్శి నారాలోకేష్ తెలిపినట్లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య మౌనికారెడ్డి,తండ్రి ప్రతాపరెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా నారాలోకేష్‌ను కలిసిన సందర్బంగా ఆయన ప్రవీణ్‌ను అక్రమంగా అరెస్టు చేయటం పైన స్పందించి ఆయనకు ఆయన కుంటుంబంనకు పార్టి అండగా ఉంటుందని,ప్రవీణ్ జైల్లో ఉన్నా భవిష్యత్‌కుగ్యారెంటీ కార్యక్రమంను నిర్వహిస్తూ ప్రజల్లో,కార్యకర్తలలో ధైర్యంను నింపుతున్న వారికి టిడిపి తోడుగా ఉంటుందని అని తెలిపినట్లు తెలిపారు వారు.ప్రవీణ్ లేకపోయినా నిరుత్సాం పడకుండా పార్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిడిపి కార్యకర్తలను ఆయన కుటుంబ సభ్యులను అభినందించినట్లు తెలిపారు.

## అనాథ వృద్ధులను ఆదుకుంటాం



**బద్వేలు అర్బన్ , నవంబర్17, ప్రభాతవార్త :** ఆసరా కోలో ్లయిన అనాథ వృద్ధులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రముఖ వ్యాపార వేత్త మురారిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మురారి శెట్టి వెంకటేశ్వర్లు, సతీమణి అన్నపూర్ణమ్మల 40 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు, తినుబ ండారాలను వారి చేతుల అందజేసి అనాథవృద్ధులను ఆప్యాయతగా పలకరించి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకుని వద్ధులకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ఆశ్రమంలో తుమ్మలపెంట సుధాకర్, సతీమణిప్రసూన, వెంకట మనోజ్‌కుమార్, సతీమణి కృష్ణ సాయిప్రణీత వెంకటవినోద్ కుమార్, సతీమణి నాగ విశ్వ ప్రియ , శ్రీనివాస ట్రేడర్స్ పత్తి వెంకటసుబ్బయ్య, సతీమణి శ్యామలా దేవి, కొలిశెట్టి లక్ష్మణ గుప్తా, సుబ్బరత్నమ్మ, రమేష్‌బాబు, రుక్మిణి, కొలిశెట్టి సత్యనారాయణ, లక్ష్మిదేవితో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఆశ్రమంలో మురారిశెట్టి వెంకటేశ్వర్లు వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించి వృద్ధులకు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా భాను ప్రకాష్

**బి.కొత్తకోట, నవంబరు 17, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండల కేంద్రానికి సమీపంలోని తాకటంవారిపల్లెకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దేరంగుల రాందాస్ కుమారుడు భానుప్రకాష్, అన్నమయ్య జిల్లా బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా రాందాస్ కుటుంబం బీజేపీ అభివృద్ధికి నిరంతరం సేవలు కొనసాగిస్తూ వచ్చింది. ఈ సేవకు గుర్తించిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులుగా భానుప్రకాష్‌ను ఎంపిక చేశారు. ఈ ఎంపిక పట్ల భానుప్రకాష్ మాట్లాడుతూ బీజేపీ అగ్ర నాయకత్వం తనపైన ఉన్న నమ్మకంతో నన్ను ఉపాధ్యక్షుడుగా నియమించడంపై జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరితో పాటు బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో బీజేపీకి తన వంతు పూర్తి బాధ్యత వహించి రాబోయే ఎన్నికల్లో బీజేపీ సత్ఫలితాలు సాధించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దేవాలయాల భూములు కబ్జాకు యత్నం



**ఓబులవారిపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** ఓబులవారిపల్లె మండలం కేశకగారిపల్లి, బొమ్మవరం గ్రామ రెవెన్యూ పొలం సర్వే నంబరు 11 31/2 మరియు 11 31/1 సర్వే నంబర్లలో ఉన్న భూమి ఆలయానికి సంబంధించిందని గత వంద సంవత్సరాలుగా ఈ ఆలయ భూములుగా గుర్తింపు పొంది సంక్రాంతి పండగకు కాట్రేవుడు పశువులను అలంకరించడం అమ్మవారికి పూజలు చేయడం జరుగుతూ ఉండేదని కొందరు ఆలయ భూములు కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సిరిగిదాసపల్లి గ్రామస్థులు తెలుపుతున్నారు. ఏపీఎండీసీ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించి అభయ ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి దోహదపడ్డారని ఎంతో మంది ఈ గుట్ట వద్ద ఆంజనేయస్వామికి పూజలు చేస్తూ రాబోయే కాలంలో దేవాలయ ప్రాంగణమంతా ప్రహరీగోడ నిర్మించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో భూముల్లో వివిధ రకాల దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి ఆధ్యాత్మిక రంగానికి పెద్దపీట వేస్తున్నామని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు అభయాంజనేయస్వామికి అందాల్సిన దేవాలయ భూములు ప్రభుత్వ భూములు అయిన ఆలయ మాన్యాలు దేవాలయానికి కేటాయించాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించండి




**ఓబులవారిపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** ఓబులవారిపల్లె మండలంలో పలు అటవీ శివారు గ్రామాలైన గాదెల చింతవారిపల్లె, వై.కోట, పెద్దఓరంపాడు, బొమ్మవరం, గద్దల ఒవులపల్లి, ఎస్టీ కాలనీ, జీవీ పురం ఎస్టీ కాలనీ, తడికలపల్లె ఎస్టీ కాలనీ తదితర గ్రామాల్లో వర్షం వస్తే నడవలేని స్థితిలో వీధులు డ్రైనేజీ కాలువలు లేక ఎక్కడి నీరు అక్కడే నిల్వ ఉండడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తు న్నారు. ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు కల్పించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బిజెపి నియోజకవర్గం కన్వీనర్‌గా గౌరీశంకర్



**ప్రొద్దుటూరు,నవంబరు17,ప్రభాతవార్త** ప్రొద్దుటూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా పర్లపాడు గౌరీశంకర్‌ను రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరీశ్వరి నియమించినట్లు తెలిపారు. ఈసందర్బంగా గౌరీశంకర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు పార్టికి చేసిన సేవలను గుర్తించి నాకు నేడు ఈ బాధ్యతలను కల్పించినందుకు అధ్యక్షురాలు పురంధరీశ్వరికి ,జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్‌రెడ్డికి,కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్‌రెడ్డికి ప్రతే కృతజ్ఞతలను తెలుపుతూ పార్టి అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్త:** స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మానవ జీవితాన్ని మరింత అర్థవంతం చేయడంలో పుస్తకాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మనిషికి నిజమైన స్నేహితుడు పుస్తకమేనని తెలిపారు. ప్రపంచ మేధావులు అందరూ గొప్ప వారంతా కూడా మంచి పుస్తకాలు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. విద్యార్థులు కూడా అటువంటి జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారుచూపిన బాటలో నడవాలని అందుకు పుస్తకపఠనం ఎంతగానో ఉపయోగడపుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం అతి పెద్దదని ఇందులో 20000 పుస్తకాలు ఉన్నాయని తెలిపారు సాహిత్యం సైన్సు చరిత్ర శాస్త్ర సాంకేతిక రంగాలు నిఘంటువులు ఇతిహాస పురాణాలు పోటీ పరీక్షల పుస్తకాలు వార్తాపత్రికలు మేగజైన్సు, జర్నల్స్ అన్ని విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ఆనంద్, గ్రంథాలయ బాధ్యులు తిరుమల ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు దిశా యాప్ పై అవగాహన కల్పించిన యస్ఐ మదుసూదన్‌రావు

**ఒంటిమిట్టనవంబర్17ప్రబాతవార్త:** మహిళలకు దిశా యాప్‌పై యస్ఐ మదుసూదన్‌రావు అవగాహన కల్పి ంచారు. శు క్రవారం మండలంలోని పలు ప్రాంతాలలో మహిళకు దిశాయాప్‌పై తెలియజేశారు. వారి సెల్‌ఫోన్‌లలో దిశా యాప్‌ను డైన్‌లోడ్ చేయించారు.జిల్లా యస్‌పి సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో స్పెషల్‌డ్రైవ్ క్యాంప్‌ను నిర్వహించారు.ప్రజలకు ఆత్యావసర సమయాల్లో ముఖ్య ంగా మహిళలకు ఉపయెగపడేదానికి వారి యొక్క సెల్‌ఫోన్‌లలె దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీసుసిబ్బంది, మహిళలు పాల్గోన్నారు.

## గ్రంథాలయాలు లోకానికి వెలుగు వాకిళ్లు



**ప్రొద్దుటూరు, నవంబరు 17 ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా గురువారం ఉదయం పుస్తక ప్రదర్శనను ఏర్పాటుచేశారు. బాలల కథలు, దేశ నాయకుల పుస్తకాలు, వేమన, సుమతీ శతక పుస్తకాలు పొదుపు కథలు, సామెతలు పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి రచయితల సంఘం కార్యదర్శిజింకా సుబ్రమణ్యం, విశ్రాంత తెలుగు పండితులు వెంకటేశు విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలు గ్రంథాలయాలకు వచ్చి చదవడం వల్ల ఎంతో విజ్ఞానం తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంటు ఇబ్రహీం సాహెబ్, శ్రీనివాసులురెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ షటిల్ జట్టుకు గౌతమి కణశాల విద్యార్థిని ఎంపిక




**ప్రొద్దుటూరు, నవంబరు 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం నందు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మోక్షిత జేఎన్‌టీయూ అంతర కళాశాలల సౌత్‌జోన్ షటిల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం తెలిపారు. ఈనెల 15వ తేదీన కర్నూలు లోని రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అంతర కళాశాల పోటీలలో జట్టుకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ ఓబయ్య తెలియజేశారు. గత సంవత్సరం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్సు గేమ్ మీట్‌కు ఎంపికై ప్రతిభ కనబరిచిందని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి, కో డైరెక్టరు శైలూష, వివిధ విభాగ అదిపతులు అధ్యాపక , అధ్యాపకేతర మరియు విద్యార్థిని బందం పాల్గొన్నారు.

## అయోధ్య నుంచి ప్రొద్దుటూరుకు చేరిన శ్రీరాముని అక్షింతలు



**ప్రొద్దుటూరు, నవంబరు 17 ప్రభాతవార్త:** అయోధ్య నుంచి శ్రీరాముని అక్షింతలు శుక్రవారం ప్రొద్దుటూరుకు చేరాయి. ఈఅక్షింతలను ప్రొద్దుటూరు అమ్మవారి శాల నుంచి మేళ తాళాలతో గీతాశ్రమంకు తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జునరావు, మారెళ్ల మల్లికార్జునరావు, నగర కార్యదర్శినాగమునిరెడ్డి, బాజాపా పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు, బాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణ ప్రదీప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాజాపా నాయకులు వీహెచ్‌పీ నాయకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ మళ్లీ సీఎం కావాలని అసత్య ప్రచారం ఆపండి




**కలకడ, నవంబరు 17 ప్రభాతవార్త:** కలకడ జగన్ మళ్లీ సీఎం కావాలని వైసీపీ నాయకులు వలంటీర్ల చేత వేలిముద్రలు వెలికి చేష్టలు అసత్య ప్రచారం మానుకోవాలని తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వైసీపీ నాయకులు పై మండిపడ్డారు. కలకడ పట్టణం తెదేపా శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జిలతో ఓటరు లిస్టు ముసాయిదా గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల చేత ఆధార్‌కార్డులు సేకరించి వేలిముద్రలు పెట్టిస్తూ మసిపూసి మారేడు కాయ చేయడం ప్రజలను మభ్యపెట్టడం చూస్తుంటే జగన్ పిచ్చి తారాస్థాయికి చేరిందని ఇలాంటి అసత్య ప్రచారంతో మరోసారి మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.రాబోయే తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎంలో డ్రైవర్లు సమయపాలన పాటించాలని సూచన

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్త:** స్థానిక డిపోమేనేజరు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 నుంచి 12వరకు జరిగిన డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో డీఎం బండ్లకుమార్ గారితో రవీంద్ర అను అతను ఫోన్‌లో మాట్లాడుతూ చిత్తూరు నుంచి పీలేరుకు సాయంత్రం 5 నుంచి 6గంటల మద్య ప్రయాణికులు అధికంగా ఉన్నందున ప్రయాణికులు బస్సులు సమయానికి రాకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డీఎం స్పందిస్తూ చిత్తూరు నుంచి ప్రతి 15నిమిషాలకు బస్సులు ఉండటం వాస్తవమే కానీ పాతబస్టాండుకు వెళ్లి రావడంతో బస్సులకు ట్రాఫిక్‌సమస్యలు ఉన్నందున రాలేకపోయాయి. ఇకపై అలా కాకుండా సూపర్‌వైజర్ పర్యవేక్షణలో డ్రైవర్లు సమయపాలన పాటించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కలికిరి బస్టాండు నందు సూపర్‌వైజర్ లేకపోవడంతో కలికిరిలో బస్సుల వేళలను పర్యవేక్షించేందుకు సిబ్బంది అందుబాటులో లేరని , అలాగే ఫ్యాన్లు కూడా సక్రమంగా లేవని తెలిపారు. స్పందించిన డీఎం మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల సూపర్‌వైజర్‌ను నియమించలేదని, త్వరలో ఫ్యాన్లు మరమ్మతులు చేయించి వేయిస్తామన్నారు. బెంగుళూరుకు నుంచి మదనపల్లె పీలేరుకు వచ్చు బస్సులు ఐటీఐ గేటు, కేఆర్ పురంకు సమయానికి రావడం లేదని తెలిపారు. స్పందించిన డీఎం మాట్లాడుతూ బెంగుళూరులో ట్రాపిక్ మరియు మెట్రోపిల్లర్లు వర్కు జరుగుతున్నందున ఆలస్యమవుతున్నదని తెలిపారు.

## విఎన్‌టి1ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్దులు

**ఒంటిమిట్టనవంబర్17ప్రబాతవార్త:** జాతీయ గ్రందాలయ 56 వ వారోత్స వాలసందర్బంగా శుక్రవారం మండలంలోని కోత్తమాదవరంగ్రందాలయంలో విదా ్యర్దులకు పలు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వపోటీలు నిర్వహించారు.ఈపోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్దులుసాయి విద్యానికేతన్ పాఠశాల విదా ్యర్దులు పాల్గోన్నారు.ఆంతకు ముందుగా విద్యార్దులు ర్యాలీ నిర్వహించారు ఈ పోటీలను జిల్లా పరిషత పాఠశాలప్రదానోపాద్యాయురాలు నాగలక్ష్మి ఆద్వర్వంలో నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపోంందిన విద్యార్దులకు ఈ నెల20వతేదీన బహుమతులు పంఫిణి చేస్తామని గ్రందాల ఆదికారి సుదాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్దులు తదితరులుపాల్గోన్నరు

## గోవాలో రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గురుప్రతాప్‌రెడ్డికి అవార్డు



**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త :** రాజంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు రాజంపేట న్యాయవాది, అసిస్టెంట్ గవర్నర్ వి.గురుప్రతాప్‌రెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ముంబై – గోవా మధ్య క్రూయిజ్‌లో జరిగిన రోటరీక్లబ్ అవార్డుల ప్రధానోత్సవంలో గురుప్రతాప్‌రెడ్డితో పాటు ప్రస్తుత రాజంపేట రోటరీక్లబ్ అధ్యక్షులు నాగా శేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఒవి శివారెడ్డిలతో కలిసి గురుప్రతాప్‌రెడ్డి బెస్ట్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు రోటరీక్లబ్ ద్వారా మరిన్ని సేవలను అందించేందుకు బాధ్యత పెంచిందని ఈ సందర్భంగా గురుప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. రోటరీక్లబ్ ద్వారా సమిష్టిగా పనిచేయడం వల్లే ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించగలిగామని ఆయన పేర్కొన్నారు.

## పరిశోధనలే ఫార్మసీ రంగానికి ప్రాణం



**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త :** ఫార్మసి రంగానికి పరిశోధనలే ప్రాణమని అనంతపురం జెఎన్‌టియు ప్రొఫెసర్ కెబి చంద్రశేఖర్ పేర్కొన్నారు. పరిశోధనలతోనే నూతన ఆవిష్కరణలు వెలుగు చూస్తాయని, ఇది ప్రపంచానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నిర్మూలనకు భారత్ ముందస్తుగా పనిచేసిన పరిశోధనలే ప్రపంచంలో భారత్ ఖ్యాతిని పెంచాయని పేర్కొన్నారు. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో 2 రోజుల జాతీయ సదస్సు 'బయో ఫార్మా సంవాద్–2023'ను ఆయన అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి, పుదిచ్చేరి డైరెక్టర్ గోపాల్ తదితరులను కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫార్మసిలో ప్రతిరోజు పరిశోధనలతో నూతన ఆవిష్కరణలు జరుగుతుంటాయని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో పరిశోధన పత్రాలు అందజేసేందుకు 600 మంది రావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ సదస్సు తర్వాత పరిశోధన పత్రాలను ప్రతి విద్యార్థి పరిశీలిస్తే ఎన్నో ముఖ్యమైన విషయాలు తెలుస్తాయన్నారు. పుదిచ్చేరి మదర్‌థెరిసా ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ పుదిచ్చేరి పరిశోధన కేంద్రం డైరెక్టర్ వి.గోపాల్ మాట్లాడుతూ ఔషద మొక్కలు మానవాళి జీవనాన్ని శాసిస్తున్నాయన్నారు. ఔషద రంగంలో విద్యార్థులు పరిశోధన పత్రాలను సమగ్రంగా పరిశీలించి కొత్త అంశాలను నేర్చుకోవాలన్నారు. పోషకాహారం తీసుకుంటే ప్రాణాంతక వ్యాధుల నుంచి గట్టెక్కుతామన్నారు. ఉదాహరణగా నల్లద్రాక్ష అందరూ తింటారని కాని అందులోని విత్తనాలు పారేస్తామని వీటిలోనే ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయన్నారు. నల్లద్రాక్ష విత్తనాలను తినడం ద్వారా క్యాన్సర్ దరిచేరకుండా చేయవచ్చన్నారు అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత గంగిరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సుకు విశేష స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. అన్నమాచార్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత మాట్లాడుతూ ఎపిటిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులో 6 విశ్వవిద్యాలయాల విద్యార్థులు వెంకటేశ్వర విశ్వవిద్యాలయంతో పాటు బెంగుళూరు, ఇతర రాష్ట్రాల నుంచి మొత్తం 600 మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంవి రామిరెడ్డి, అన్నమాచార్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డాక్టర్ పి.అనిత, ఇ.గిరీష్‌కుమార్, ఎం.మధు, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ, డాక్టర్ సమత, డాక్టర్ ఎస్.రామచంద్రశెట్టి, డాక్టర్ కె.వెంకటరమణ, ప్రదీప్‌కుమార్, డాక్టర్ సరోవర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన



పులివెందుల, నవంబర్ 17, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలోని సత్రంబడిలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సంస్థను ఆదరించండి



**పులివెందుల, నవంబర్ 17, ప్రభాతవార్త :** ప్రజలు ఆర్టీసీ సంస్థను ఆదరించాలని పులివెందుల డిపో మేనేజరు కోరారు. పులివెందులలోని కొత్తబస్టాండు ఎంక్వైరీ కౌంటర్ వద్ద గురువారం ముగ్గురిని లక్కీడిప్ ద్వారా ఎంపిక చేశారు. వేంపల్లెకు చెందిన ప్రభావతి, అలవలపాడుకు చెందిన దేవదత్తం, వీరపునాయునిపల్లెకు చెందిన ఎస్.ప్రభావతిలు బహుమతులకు ఎంపికయ్యారు. వీరికి శుక్రవారం బస్టాండులో బహుమతులు ప్రదానం చేశారు.

## మరిన్ని ఉన్నత పదవులు సాధించాలి



**పులివెందుల రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** పులివెందుల పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డిలు కోరారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు శుక్రవారం వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మీరు ఐఏఎస్ పొందడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**మొలకలచెరువు, నవంబర్ 17 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మంలంలోని దేవులచెరువు, వేపూరికోటలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దోమలు కుట్టుకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలను పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కురోజులు నిల్వ లేకుండా చేయాలని తెలిపారు. మంచినీరు డ్రమ్ములు, పాత్రలపై మూతలు పెట్టాలని, దోమలు వృద్ధి నివారించాలని, డెంగ్యూ, చికున్‌గునియా, మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని ఇంటింటా దోమల లార్వా సర్వే చేయడం, దోమల లార్వా దశలోనే నాశనం చేయడంపైన అవగాహన కల్పించారు. నూతన గృహాలు నిర్మాణ దశలో ఉన్నందున, నీటి కొరత ఉన్నందున మూతలు లేని డ్రమ్ములందు ఎక్కువరోజులు నీటినిల్వ ఉన్న కారణంగా దోమలు అభివృద్ధి చెందుతున్న విషయం గుర్తించామన్నారు. ప్రజలకు దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. వారానికి ఒక్కరోజు శుక్రవారం డ్రైడే పాటించాలని వివరించారు. ఎలాంటి జబ్బులు జ్వరాలు ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చూపించురకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ ప్రవీణ్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు స్కూల్‌లో నేషనల్ ఏపి లెప్సిడే



**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం నేషనల్ ఏపి లెప్సిడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారిలు మాట్లాడుతూ మెదడు సంకేతాలలో అవాంతరాల కారణంగా రోగికి స్పృహ ఉండదని, ప్రవర్తన మారుతుందని అలాగే శరీరం, భావోద్వేగాలకు తదతర వాటిపై నియంత్రణ ఉండన్నారు. ఈ వ్యాధి కారణంగా రోగి జీవితం మొత్తం ప్రభావితం అవుతుందన్నారు. మూర్ఛ దినోత్సవం సందర్భంగా జనాలు దీనిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మూర్ఛవ్యాధిని ఎలా నిర్ధారించుకోవాలి, ఎటువంటి మందులు వాడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది స్వీటి, విజయకుమారి, చిన్నారులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారింటిపై టిడిపి ఇంటింటా ప్రచారం



**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు శుక్రవారం 1, 2వ వార్డుల్లో టిడిపి నాయకులు భవిష్యత్తుకు గ్యారింటి ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు. దొమ్మలపాటి యశశ్విరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందజేసి టిడిపి, జనసేన సంయుక్తంగా ప్రవేశపెట్టిన మిని మోన్‌పేస్టును వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు. మిని మోన్‌పేస్టు వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పరిశీలకులు చలపతినాయుడు, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జ్ ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, బూత్ ఇన్‌చార్జ్ మల్లికార్జున సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## అద్వాన్నంగా అనపగుట్ట మట్టి రోడ్డు



**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని రింగ్‌రోడ్డు నుంచి అనపగుట్టకు వెళ్ళే మట్టిరోడ్డు గుంతల మయంగా ఏర్పడి గులకరాళ్ళతో అధ్యాన్నంగా ఉంది. రోడ్డు గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం ద్వారా అనపగుట్ట ప్రాంత ప్రజలతోపాటు శ్రీవారినగర్, మంజునాథ్‌కాలనీ, చంద్రాకాలని, భవానినగర్, వైఎస్ఆర్ కాలనీల ప్రజలు నిత్యం వెలుతూ ఉంటారు. ప్రధానంగా ద్విచక్ర, ఆటోలలో వెళ్ళేవారు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. పట్టణంలో అన్ని విధాల వెనుకబడిన ఈ రెండు వార్డులకు లింకు రోడ్డుగా ఉన్న మట్టిరోడ్డును తారురోడ్డుగా వేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రిండురోడ్డు నుంచి కొద్దిదూరం సిసి రోడ్డు వేసి వదిలివేయడం వల్లే ఈ మట్టిరోడ్డు మరింత అధ్వాన్నంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి ఈ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా క్రైస్తవ పాస్టర్ల అధ్యక్షులుగా జాన్‌బాబు



**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా క్రైస్తవ పాస్టర్ల అధ్యక్షులుగా పాస్టర్ బోనాసి జాన్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శుక్రవారం జిల్లా, మదనపల్లె క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ కార్యవర్గసభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులుగా పాస్టర్ జాన్‌శీనా, సెక్రటరీగా పాస్టర్ బి.జాన్సన్, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ శ్యామ్‌సోన్, ట్రెజర్‌గా జీవరత్నం, కమిటీ సభ్యులుగా పలువురిని ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో 265క్రైస్తవ సంఘాలు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. క్రైస్తవ సంఘాల ఐక్యతా, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు



**వేంపల్లె, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఛిద్రమైపోతున్న ఏపీ భవిష్యత్తును సరైన మార్గంలో పెట్టి దిశా నిర్దేశం చేయగల నాయకుడు చంద్రబాబునాయుడు ఒక్కడేనని, కాబట్టి చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రామిరెడ్డిపల్లెలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఇంటింటికీ తిరిగి టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో ప్రజల సొమ్మును ఖర్చు చేసి రంగురంగుల కరపత్రాలను వైకాపా ప్రభుత్వం చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, శ్రీరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రసాదరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, గంగిరెడ్డి, ఓబుళరెడ్డి, ముతుకూరు పక్కీరారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, పాపిరెడ్డి, గండి మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, నిమ్మకాయల దర్బార్, మహమ్మద్, ఆర్‌వి రమేష్, పీరాసాహెబ్, మడకా శ్రీనివాసులు, గోగుల మారుతి, వెంకటయ్య, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు



**వేంపల్లె, నవంబర్ 17, ప్రభాతవార్త :** వేంపల్లెలోని ఎంపీపీ మెయిన్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వనజకుమారి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## దిశ యాప్‌పై అవగాహన

**కొండాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త :** రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అప్రమత్తంగా చేసేందుకు కొండాపురం పోలీసులు నడుం బిగించారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రజల వద్దకు వెళ్లి దిశయాప్‌పై అవగాహన కల్పించారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వలన కలిగే లాభాల గురించి తెలిపారు. ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీఐ వేణుగోపాల్, ఎస్సై యోగేంద్రలు తెలిపారు.

## అనాథ ఆశ్రమానికి స్థలం ఇప్పించండి



**పుల్లంపేట, నవంబరు 17 ప్రభాతవార్త :** పుల్లంపేట మండల కేంద్రంలో అనాథ ఆశ్రమానికి స్థలాన్ని కేటాయించాలని విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవాసంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి పుల్లంపేట తహశిల్దార్ కుమార్‌ను కోరుతూ వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తహశిల్దారు మాట్లాడుతూ వీలైనంత వరకు నావంతు సహాయ సహకారాలను స్థలం కేటాయింపుకు సహకరిస్తానని తెలియజేసినట్లు సుబ్బనరసారెడ్డి పేర్కొన్నారు. రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లో ఎటువంటి జీవనాధారం లేకుండా విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు ఎంతోమంది యాచక వృత్తిని ఎంచుకుని ఎన్నో అవమానాలకు గురవుతున్నారని అటువంటి వారిని చేరదీసేందుకే ఈ అనాథ ఆశ్రమం ఏర్పాటు చేయదలచామని సుబ్బనరసారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వాహిద్ పాల్గొన్నారు.

## పుల్లంపేటలో గ్రంథాలయ వారోత్సవాలు



**పుల్లంపేట, నవంబరు 17 ప్రభాతవార్త :** పుల్లంపేట మండల కేంద్రంలో గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి జయప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రంథాలయాలకు ప్రతిరోజు వచ్చి పుస్తకాలను, పలు రచనలను చదువుతూ విజ్ఞాన బాండాగారాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భానుప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు వద్దు.. బతికి సాదిద్దాం..



**కడప ఎడ్యుకేషన్, నవంబరు 17, ప్రభాతవార్త:** చదువుల ఒత్తిడి కారణంగా తొందరపాటు నిర్ణయాలతో క్షనికావేశంతో ఇలాంటి అఘాయిత్యాలకు విద్యార్థులు పాల్పడవద్దని ప్రొగ్రెసీవ్ స్టూడెంట్స్ యూనియన్ (సీఎస్‌యూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆత్మహత్యలు వద్దు బతుకుదాం అనే పోస్టరును ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏఈ చిన్నయ్య ఆవిష్కరించారు. దేశంలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతి రోజు ఎంతో మంది విద్యార్థులు, యువకులు, రైతులు తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన తెలిపారు. ఇలాంటి సంఘటనల వల్ల వారి కుటుంబ సభ్యులు చిన్న పిల్లలు అనాథలుగా మారుతున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో చర్చించి సమస్య పరిష్కారం కోసం మంచి మార్గం వెతకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు ప్రకాష్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీపై విస్తృత ప్రచారం చేయాలి



**కలికిరి, నవంబరు 17, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షుడు అమలు చేయనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం నగిరిపల్లెలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ నాయకులు వాలంటీర్ల ద్వారా చంద్రబాబునాయుడుపై చేస్తున్న దుష్ప్రచారాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. అదే విధంగా తెదేపా అమలు చేయనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త తామే టీడీపీ అభ్యర్థిగా భావించి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ 30 కుటుంబాలను కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. తెదేపా విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు తెదేపా అధికారంలోకి రాగానే వారికి తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దినేష్, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు వై.సతీష్‌రెడ్డి, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గుండ్లూరు సర్పంచ్ సైఫుల్లా, టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి, కలికిరి మండలం ఐటీడీపీ అధ్యక్షులు షబ్బీర్ హుసేన్, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ అధ్యక్షులు మున్వర్ అలీ, మహల్ మాజీ సర్పంచ్ మహ్మద్ అలీ, నాయకులు సుదాకర్‌రెడ్డి, స్వరూప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ షాబుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కొరవడిన భద్రత

**వేంపల్లె, నవంబర్ 17, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత విద్యార్థులను సాంకేతికంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ట్రిపుల్‌ఐటీల్లో విద్యార్థులకు భద్రత కొరవడిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ట్రిపుల్‌ఐటీలు కళకళలాడుతుండగా.. వైకాపా పాలనలో వెలవెలబోతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల క్యాంపస్‌లోకి కొండచిలువ ప్రవేశించిందంటే ఎటువంటి భద్రతలు తీసుకుంటున్నారో అర్థం అవుతోందన్నారు. విద్యార్థుల పట్ల మేనమామగా చెప్పుకుంటున్న జగన్ శకుని మామలా, కంసమామలా తయారవడం శోచనీయం అని తులసిరెడ్డి అన్నారు. ట్రిపుల్‌ఐటీలకు సరిపడా నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ భార్యభర్తలకు తీవ్ర గాయాలు



**రామసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త:** రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయితీ నరసాపురం గ్రామానికి చెందిన ఇద్దరు భార్యభర్తలు వెంకటేష్, రత్నమ్మలు కూలి పనులు ముగించుకొని ద్విచక్రవాహనంలో వస్తుండగా గౌనివారిపల్లెకు చెందిన వ్యక్తి రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో భార్య,భర్తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్‌చేసి పైలెట్ శివ, శ్రీకాంత్‌ప్రసాద్‌లు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పెద్దకారంపల్లెలో వైభవంగా సీతారామ లక్ష్మణ ఆలయ విగ్రహప్రతిష్ట

**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దకారంపల్లెలో సీతారామ లక్ష్మణ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని డాక్టర్ కెకెరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, వైకాపా నేత గాలివీటి మదన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, వీరబల్లె గాలివీటి రాజేంద్రనాధ్‌రెడ్డి, స్థానిక వైకాపా నేత అలగనూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా నాగులచవతి వేడుకలు** కార్తీకమాసంలో పవిత్రంగా భావించే నాగులచవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే పుట్టలు, ఆలయాలు మహిళలతో పోటెత్తాయి. అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం



**చిట్వేలి, నవంబరు 17 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా శనివారం మొదలుకొని సోమవారం వరకు మూడు రోజులు పాటు నిర్వహించనున్న 67వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం చేసినట్లు క్రీడా ఆర్గనైజింగ్ సెక్రటరి పిడి డేవిడ్ ప్రసాద్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారన్నారు. 13 జిల్లాల నుంచి 13 బాలురు, 13 బాలికల జట్లు సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. వచ్చిన వారందరికి వసతులను సిద్ధం చేశామన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరి వసంత మాట్లాడుతూ ముందెన్నడూ లేనివిధంగా క్రీడాకారులకు ప్రయాణపు ఖర్చులు, క్రీడా దుస్తులు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ క్రీడలకు చిట్వేలిని ఎ ంపిక చేయడంలో రాష్ట్ర వ్యాయామ విద్య తనిఖీ అధికారి భానుమూర్తిరాజు, పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్, సమగ్ర సర్వశిక్ష అభియాన్ అధికారి శ్రీనివాసరాజు, సర్వశిక్ష అభియాన్ అడిషనల్ డైరెక్టర్ పార్వతిల కృషి గొప్పదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శారీరక మానసిక ఆరోగ్యానికి కాక విద్య, ఉద్యోగ అవకాశాలకు క్రీడలు ఎంతో ప్రయోజనమని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఉప ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుహాసిని, నరసింహా, షబ్బీర్‌అలీ, ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్, సిహెచ్‌ఎన్ బాధ్యులు గాడి ఇంతియాజ్, పంచాయతి సిబ్బంది నరసింహా, వెంకటేశ్, సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైటప్: ఎంపిని కలిసిన మల్లెల పవన్



**రామసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త :** పార్లమెంటు సభ్యులు, ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని విజయవాడలో మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఈ సందర్భంగా మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడలోని ఎంపి మిథున్‌రెడ్డి నివాసంలో స్వయంగా కలసి పుష్పగుచ్చం అందజేసి మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల రాజకీయ చరిత్రలపై విశ్లేషంగా చర్చించుకొన్నామన్నారు. రామసముద్రం మండలంలోని రాజకీయ నాడిపై ఎంపి మల్లెలను స్వయంగా విచారించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి నియోజకవర్గంలోని పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయనకు సూచించినట్లు పేర్కొన్నారు.

## క్రీడల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతి

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 17 ప్రభాతవార్త :** క్రీడల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతికి ఎదగవచ్చునని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కె.బుడుగుంటపల్లె సమీపంలో ఉన్న క్రీడా స్థలం నందు బేస్‌బాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఎంతో ఉన్నతస్థాయికి ఎదగవచ్చునని విద్యార్థిదశలో క్రీడల పట్ల ప్రతిఒక్కరు వారి ప్రతిభను కనబరచాలని అన్నారు. ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, అందులో ప్రతిఒక్కరు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ దార్ల చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి బత్తిన గంగయ్యయాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబరు ముప్పాల హేమనవర్మ, టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సూర్యప్రకాష్, సుబ్రమణ్యంరెడ్డి, నాగేంద్ర, శ్రీను, కడపజిల్లా ఆర్ఐఒ రమణరాజు, అబ్జర్వర్ శారదమ్మ, జయరాజ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలను ఘనంగా క్రీడాకారులు పూలమాలలతో సన్మానించారు.

## ములకలచెరువుకు చేరిన హనుమాన్ చాలీసా రథం



**ములకలచెరువు, నవంబర్ 17 ప్రభాతవార్త :** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కోటి హనుమాన్‌చాలీసా పారాయణ మహాయగ్నం ప్రచార రథం శుక్రవారం మొలకలచెరువుకు చేరింది. పిటిఎం రోడ్డు,కదిరిరోడ్డు తదితర వీధుల్లో ప్రచారం నిర్వహించారు. భక్తులకు ప్రచారం చేస్తూ లాకెట్లు వితరణ చేశారు. హనుమాన్ చాలీసా పఠనం దీక్ష గురించి వివరించారు. స్వామివారికి పూజలు నిర్వహించారుర. ఈకార్యక్రమంలో గంగాద్రప్పస్వామి, రవీంద్ర, అంజినేయులు, బంగి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి విషయంపై ఘర్షణ

**రామసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని అరికెల పంచాయితీ చింతమాకుపల్లెలో కాపురం ఉండే వెంకటరెడ్డి గడ్డివాము వేయుటకు చదును చేస్తుండగా అదే గ్రామానికి చెందిన శ్రీరాములు అతని కుమారుడు గంగరాజులు వెంకటరెడ్డిపై ఘర్షణ పడ్డారు. దీంతో తీవ్రంగా గాయపడిన వెంకటరెడ్డి పుంగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పోలీసులు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**రామసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని అరికెల పంచాయతీలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామికి శుక్రవారం ఉదయం గణపతిపూజ, పుణ్యావాచనం, రుత్వికావచనం, దీక్షదారణ, పంచాంగం వ్యాపాసన, కలెసస్థాపన, ఆవారణ, మూల విరాటకు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామికి అభిషేకం, నవగ్రహహోమం, రుద్రహోమం, మన్యహోమం, బలిదానం వంటి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద నిత్యన్నదానం నిర్వహించబడుతుందని తెలిపారు.

## చంద్రబాబును కలిసిన పార్లమెంటు కార్యదర్శి మైసూరారెడ్డి



**పులివెందుల, నవంబర్ 17, ప్రభాతవార్త ః** కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి శుక్రవారం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును కలిశారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు హైదరాబాదులో ఉన్న చంద్రబాబునాయుడు నివాసంలో మైసూరారెడ్డి కలిశారు. ఐదు కోట్ల మంది భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని, మీ ఆరోగ్యం త్వరగా బాగవ్వాలని కోరారు. ఇందుకు స్పందించిన చంద్రబాబునాయుడు మీరు పార్టీ కోసం కష్టపడి పనిచేయండి.. మీ భవిష్యత్తు నేను చూసుకుంటానని భరోసా ఇచ్చారు.

## బీసీలను అణగదొక్కుతున్న వైసీపీ



**కడప వైద్యవిభాగం, నవంబరు 17, ప్రభాతవార్త:** వైసీపీ పాలనలో బీసీలను అనగదొక్కుతున్నారని మైదుకూరుకు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు చలమల ఓబయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ కుటుంబం అంటే తమకు పంచ ప్రాణాలని పేర్కొన్నారు. ఉన్న ఆస్తులను అమ్ముకొని పార్టీ కోసం 20 సంవత్సరాలుగా నమ్ముకొని కష్టపడి పని చేస్తున్నామని తెలిపారు. 2014లో మున్సిపల్ ఛైర్మన్‌గా నన్ను పోటీ చేయమని స్వయంగా సీఎం జగన్ చెప్పారని పేర్కొన్నారు. పోటీ చేసేందుకు వంద ఎకరాల భూమిని, ఆస్తులు సైతం పోగొట్టుకున్నాని తెలిపారు. 2019లో మైదుకరు మున్సిపాలిటీ పరిధిలోని పనులకు సంబంధించి టెండర్లు వేశామని చెప్పారు. ఎమ్మెల్యే రఘురాంరెడ్డి టెండర్లను రద్దు చేయించి ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరించారని బాధను వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరమైనా మాకు న్యాయం జరగలేదని న్యాయం చేస్తామని సీఎం, ఎంపీ అవినాష్‌రెడ్డికి చెబుతూ వచ్చానని పేర్కొన్నారు. ఎంపీని కాళ్లు పట్టుకొని అడిగినా కనికరించలేదని వాపోయాడు. రాజజీనామా లేఖను వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబుకు అందజేస్తున్నానని చెప్పారు. సమావేశంలో ఓబయ్య యాదవ్, ఆయన భార్య లక్ష్మీ పాల్గొన్నారు.

## డీఎంకే పార్టీ కార్యదర్శిగా గాండ్ల సుబ్బరాయుడు



**కడప వైద్యవిభాగం, నవంబరు 17, ప్రభాతవార్త:** కడప, అన్నమయ్య, ఉమ్మడి జిల్లాల డీఎంకే పార్టీ యూత్ విభాగం జిల్లా అధ్యక్షులు వలిసగాండ్ల సుబ్బరాయుడును నియమిస్తున్నట్లు ఏపీ తెలంగాణ డీఎంకే పార్టీ రాష్ట్ర కన్వీనర్ మూర్తి చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప అన్నమయ్య జిల్లాలకు డీఎంకే పార్టీ కన్వీనరుగా సుబ్బరాయుడును నియమించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ పార్టీలు కుల మత చాందసవాదంగా మారాయని వాటిని రూపుమాపేందుకు పక్క రాష్ట్రమైన తమిళనాడు, డీఎంకే పార్టీ అధినేత స్టాలిన్ అడుగుజాడల్లో నడుస్తామని అలాగే పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రం కోసం డీఎంకే పార్టీలో చేరామన్నారు. ఏపీలో యువతకు ఉదయ్ నిధి స్టాలిన్‌చే కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలకు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంకే పార్టీ నాయకులు సాత్విక్ రాజు, సాజిద్, ఆఫ్రిక్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 17, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు క్లాప్ డ్రైవర్ల సమస్యలపై లేబర్ ఆఫీసర్‌తో శుక్రవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జీవో 7 ప్రకారం మున్సిపల్ క్లాప్ డ్రైవర్లకు రూ.18500 వేతనం చెల్లించాలి. మరియు వారాంతం సెలవులు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని అధికారులు కాంట్రాక్టర్లు పరిష్కరించని కారణంగా ఏసీఐకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, ప్రొద్దుటూరు మున్సిపల్ అధ్యక్షుడు చంటి, ప్రొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోవిందరెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఏపీలో దళిత గిరిజన మహిళలపై దాడులు అరికట్టాలి



**జమ్మలమడుగు, నవంబరు 17, ప్రభాతవార్త:** తూ.గో జిల్లా దొమ్మేరులో వైఎస్ఆర్‌సీపీ ఫ్లెక్సీ చించారని దళిత యువకుడు బొంత మహేంద్రను పోలీసులు నిర్బంధించడంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కూడా తూ.గో జిల్లాలోనే ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవరు సుబ్రమణ్యంను అత్యంత కిరాతకంగా చంపి ఇంటికి పార్శిల్ పంపించిన సంఘటనలు కోకొల్లలు జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత దళిత, గిరిజన మరియు మహిళలపై దాడులు అధికమయ్యాయన్నారు. దళితులకు చెందిన దాదాపు 26 సంక్షేమ పథకాలను రద్దు చేసిన దుర్మార్గ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని తక్షణమే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చెవిటి నాగరాజు, ఒరుగంటి పెద్దులయ్య, కారపాకుల రాజశేఖర్, సుధాకర్, గణేష్, చంటి, అరవింద్, వినయ్, బన్నీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి



**రామసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని నాగులచవితిని మహిళలు ఘనంగా నిర్వహించారు. పొలాల వద్ద, గ్రామ పొలిమేరల్లో ఉన్న పుట్టలకు మహిళలు కుంకుమ, పసుపు పెట్టి పాలుపోశారు. కొందరు పిల్లలకు తలనీలాలు ఇచ్చి మొక్కుబడులు తీర్చుకొన్నారు. పలు దేవాలయాల్లో ప్రతిష్టించిన నాగరాళ్ళకు పూజలు చేసి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సమస్యల పరిష్కారానికే మండల స్థాయి స్పందన




**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి మండల స్థాయి స్పందన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌లు అన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లెలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నియోజకవర్గంలో మూడు మండలాల్లో పూర్తయిందని చుక్కల భూములకు హక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అసైన్‌మెంట్ కమిటీల మొదటి విడత పూర్తయిందని రెండో విడత కూడా త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వం సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలు తీసుకువచ్చి ప్రజల చెంతకే పాలనను తీసుకువచ్చారని అక్కడా పరిష్కారం కానీ సమస్యలపై మండల కేంద్రంలో కలెక్టర్, జేసీల సమక్షంలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పంట రుణాలు, సబ్సిడీ రుణాలు, ఇన్‌ఫుట్ సబ్సిడీ తదితర వాటిపై మండల వ్యవసాయాధికారులకు రుణాలు అందేలా చూడాలని శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. అనంతరం జేసీ ఫర్హన్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు ఉపాధి హామీ పని కల్పిస్తాం



**తంబళ్లపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని ప్రతి గడపకు ఉపాధి హామీ పనులు కల్పిస్తామని ఉపాధి హామీ ఏపీడీవో మధుబాబు హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీలో ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలం కరువు ప్రాంతంగా ప్రకటించబడిందని ఇందుకు ప్రతిఫలంగా వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు అదనంగా 50 రోజులు పనులు కలల్పిస్తున్నట్లు చెప్పారు. మారుమూల గ్రామాల్లోని నిరుపేదలు ప్రభుత్వం అదనంగా కల్పించిన 50 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి పొందాలని సూచించారు. ఈ కరువు పనులు పశువులు, మూగజీవాల నీటి నిలువ గఉుంతలు, డిసెల్టింగ్, రోడ్ల నిర్మాణాల పనులు చేపడతామని వీటిని కూలీలు సద్వనియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గడపలో ఉపాధి పనులు కలల్పించడానికి ఉపాదిధి మామీ సిబ్బందినే గ్రామ సభల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఏపీవో అంజనప్ప, ఇంజినీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్ నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రామకృష్ణప్ప మృతికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ సంతాపం



తంబళ్లపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ వీరాభిమాని పెద్ద వీరభద్ర తండ్రి రామకృష్ణప్ప తీవ్ర అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ చెట్లవారిపల్లికి చేరుకొని రామకృష్ణప్ప భౌతిక కాయానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో నాటికి, నేటికి మా కుటుంబానికి అండగా నిలబడి సహకరించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మను గుండ్లపల్లి పంచాయతీలోని మాజీ ఎంపీపీ నాగరత్న, నాంది రెడ్డప్పతో పాటు పలువురు నాయకులు, అభిమానులు కలవగా ఆమె వారిని ఆప్యాయంగా పలకరించారు.

## వైసీపీ వైఫల్యాలను ఎండగట్టేందుకు..

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః** కలికిరి లో వచ్చేఎన్నికల్లో తెదేపా గెలుపే లక్ష్యంగా వైసీపీ వైఫల్యాలను ఎండగట్టేందుకు రేపటి నుంచి తరచూ ప్రజల్లోకి వెళ్లాలని తెదేపా- జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి జనం మెచ్చిన నేతనల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కలికిరి మండలం తమ స్వగ్రామం నగిరిపల్లెలో తెదేపా- జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులతో ఉమ్మడి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ తన గుప్పెట్లో పెట్టుకొని పలు రంగాలప్రజలకు మోసం చేస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ తన సైకో పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తమ తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తిపత్రాలపై జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోలను ముద్రించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి దినేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో రాటుతేలిననల్లారి కిశోర్ కుమార్‌రెడ్డితో జనసేన పార్టీ కలిసి ఉమ్మడి కార్యక్రమాలు చేపడతామని ప్రతి గ్రామంలో కార్యకర్తలు , తెదేపా కార్యక్రమాలకు కలిసి పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నల్లారి లక్ష్మీకరరెడ్డి, నల్లారి చంద్రారెడ్డి, కలికిరి సర్పంచి రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, రెడ్డెప్పరెడ్డి, సతీష్‌రెడ్డి, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## నవజాత శిశువు సంరక్షణ అందరి బాధ్యత

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః** నవజాత శిశువు యొక్క జీవిత కాలాన్ని , ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా ప్రతి తల్లికి కుటుంబ సభ్యులకు సంపూర్ణ అవగాహన అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట అంగన్వాడీ కేంద్రంలో జాతీయనవజాతి శిశు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తల్లులకు శిశు సంరక్షణపై డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన తమ బందంతో కలిసి నిర్వహించారు. నవంబరు 15 వతేదీ నుంచి 21వ తేదీ వరకు సచివాలయం వారిగా గుర్తించిన నవజాతి (0-28 రోజులు)శిశువులను స్థానిక ఆరోగ్య సిబ్బంది సలహాలు సూచనలుతో పాటు లోపాల్ని గుర్తిస్తారని డాక్టర్ తెలిపారు. డాక్టర్ పుట్టుకతో లోపాలు శిశువులకు ఉన్నవేమో పరీక్షించి. బొడ్డు త్రాడు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తల్లికి వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని టీకాలు ఆవశ్యకత, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలు గూర్తి తల్లులకు డాక్టర్ సలహాలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కొండయ్య, కుసుమ, ఏఎన్ఎమ్ విజయకుమారి, అయేషా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శ్రీనివాసులుకు ఘన సన్మానం

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు ఎన్నికైన సందర్భంగా స్థానిక బాస్ కార్యాలయంలో పీలేరు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పులి శ్రీనివాసులు, పులి మల్లీశ్వరి దంపతులకు దుస్సాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాదనలో భాగమైన పే బాక్‌టు సొసైటీ అనే నినాదంతో ముందుకు వెళుతూ గిరిజన యానాదుల జీవిత సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ తనకొచ్చిన సంపాదనలో ప్రతినెలా తన యానాది జాతి కోసం ఖర్చుచేస్తూ గిరిజనుల సంక్షేమం, అభివద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ తనకొచ్చిన సంపాదనలో ప్రతినెలా తన యానాది జాతికోసంఖర్చు చేస్తూ గిరిజనుల సంక్షేమం, అభివద్ధికోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పులి శ్రీనివాసులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థాయి పదవులు అలంకరించి గిరిజన యానాది బ్రతుకులలో వెలుగులు నింపి భవన అంబేద్కర్ గా తన జీవితాన్ని తన జాతి కోసం కషిచేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణ్, వీసీకే పార్టీ జాయింట్ సెక్రటరీ పాలకుంట శ్రీనివాసులు, విజయ్‌కుమార్, కుమారాచారి, మహేష్, జేఏసీ నాయకులు అమీరుల్లా, బోదేషా , కష్ణయ్య, శివకుమార్, ద్వారక, ఆనంద్, నాగేంద్ర, రెడ్డెయ్య, సురేంద్ర, వివిధ ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పారదర్శకంగా చేయాలి

**పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః** కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దారు దనుంజయలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన కులగణన అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఒక వారం రోజులలోపు కులగణణ పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. చిట్టచివరిగా డిసెంబరు 10వ తారీఖులోపు సమగ్రంగా కులగణన పూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, ఏఎస్ఓ రామమోహన్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు పరిహారం కోసం సంతకాల సేకరణ

**కొండాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త ః** కొండాపురం మండలంలోని గండికోట జలాశయంలో ముంపునకు గురైన మొదటి విడత 14గ్రామాలకు అదనపు పరిహారం కోసం, రెండు విడతలో ఏడు గ్రామాల జాబితాను శుక్రవారం విడుదల చేస్తున్నట్లు తహసీల్దారు శోభన్‌బాబుతెలిపారు. బుక్కపట్నం, దొరువుపల్లె, పక్కీరుపేట, ముచ్చుమర్రి, నేదరపేట, గంగాపురం, కొర్రపాడు గ్రామాలలో శనివా నుండి రెవెన్యూ సిబ్బంది పర్యటించి అక్విటెన్స్‌లో సంతకాలను స్వీకరిస్తారని ఆయన తెలిపారు.